GHMC
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 07-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

- మళ్లీ స్వతంత్రంగా నడిచేలా చేసిన మెడికవర్ వైద్యులు
- అద్భుతమైన వైద్య సేవలు అందించిన మెడికవర్ వైద్య బృందానికి అభినందనలు
- 75 ఏళ్ల వయసులో మళ్లీ నడిచేలా చేయడం నిజంగా గొప్ప విజయం
- వయసు కాదు, సరైన వైద్యం ఉంటే జీవితంలో కొత్త ఆశలు చిగురిస్తాయి
- ఆధునిక వైద్యం అద్భుతాలు సృష్టిస్తోందనడానికి ఇదే నిదర్శనం
- వాకర్‌ను మరో రోగికి దానం చేయడం ఎంతో గొప్ప మనసుకు నిదర్శనం
- రోగికి కొత్త జీవితం ప్రసాదించిన వైద్యులకు సెల్యూట్
- ఇలాంటి విజయవంతమైన చికిత్సలు మరెందరికో ఆశాకిరణంగా నిలుస్తాయి
- ఆరోగ్య సేవల్లో మెడికవర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది
- కరణం రాఘవేంద్ర రావు ఆత్మవిశ్వాసం అందరికీ స్ఫూర్తిదాయకం
- డా. శశివర్ధన్ మరియు వైద్య బృందానికి హృదయపూర్వక అభినందనలు

4లో

## నేపాలీ ముఠా అరెస్టు

### వృద్ధ దంపతులను కట్టేసి దోచుకున్న గ్యాంగ్

### పరారీలో ఉన్న నిందితులందరినీ పట్టుకున్న పోలీసులు

పని మనుషులుగా చేరి.. వృద్ధ దంపతులను కట్టేసి మత్తు మందు ఇచ్చి.. దోపిడీకి పాల్పడిన నేపాలీ ముఠా సభ్యులందరినీ ఎట్టకేలకు జవహర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గతనెల మే 11న దోపిడీకి పాల్పడిన నేపాల్ ముఠా సభ్యుల్లోని కొందరిని ఐదు రోజుల వ్యవధిలోనే అరెస్టు చేయగా, ఇన్నాళ్లు పరారీలో ఉన్న మిగతా వారిని కూడా సాంకేతిక సమాచారంతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో గాలించి.. శనివారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

2లో





## వేగంగా సర్

2లో

ఓటరు జాబితా సమగ్ర ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్)కు జిల్లా యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఓటరు సవరణ చేపట్టనున్నారు. ప్రతీ 25 ఏళ్లకు ఒకసారి చేపట్టే ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంపై జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయపార్టీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. రెండు దశల్లో చేపట్టే ఓటరు జాబితాలో 2002 సంవత్సరం తర్వాత ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లను 2025 ఓటరు జాబితా ఆధారంగా గుర్తిస్తారు. వారికి సంబంధించిన స్థానికతను నిరూపించే ఆధారాలను సేకరించి, అనర్హులుగా గుర్తిస్తే జాబితా నుంచి నిబంధనల ప్రకారం తొలగించనున్నారు. ఒకే వ్యక్తి రెండు.. అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటే గుర్తించి తొలగిస్తారు. మొదటి దశలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేపట్టి, దాని ప్రకారం బీఎల్‌వోలు, ఆయా రాజకీయ పక్షాల ఏజంట్ల సమక్షంలో సర్వే నిర్వహించనున్నారు. అయితే ఈ ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోంది. జిల్లాలోని ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ బూత్‌ల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది.

# వేగంగా సర్

**యాదాద్రి (క్రైమ్ మిర్రర్):** ఓటరు జాబితా సమగ్ర ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ఐఆర్)కు జిల్లా యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జూన్ 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఓటరు సవరణ చేపట్టనున్నారు. ప్రతీ 25 ఏళ్లకు ఒకసారి చేపట్టే ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంపై జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయపార్టీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. రెండు దశల్లో చేపట్టే ఓటరు జాబితాలో 2002 సంవత్సరం తర్వాత ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లను 2025 ఓటరు జాబితా ఆధారంగా గుర్తిస్తారు. వారికి సంబంధించిన స్థానికతను నిరూపించే ఆధారాలను సేకరించి, అనర్హులుగా గుర్తిస్తే జాబితా నుంచి నిబంధనల ప్రకారం తొలగించనున్నారు. ఒకే వ్యక్తి రెండు.. అంతకంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటే గుర్తించి తొలగిస్తారు. మొదటి దశలో ఓటర్ల జాబితా మ్యాపింగ్ చేపట్టి, దాని ప్రకారం బీఎల్‌వోలు, ఆయా రాజకీయ పక్షాల ఏజంట్ల సమక్షంలో సర్వే నిర్వహించనున్నారు. అయితే ఈ ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోంది. జిల్లాలోని ఆలేరు, భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ బూత్‌ల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ప్రతీ 25 ఏళ్లకు ఒకసారి భారత ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ చేపడుతుంది. ప్రతీ పోలింగ్ బూత్‌లో 1000-1200 మంది ఉండే విధంగా చూసి మ్యాపింగ్ చేస్తారు. ఈ మ్యాపింగ్ ప్రకారం ఆయా బూత్‌స్థాయి అధికారి ఇంటింటిని సం దర్శించి ఇంట్లో ఓటర్ అర్హతలను పరిశీలించి నిర్ధారిస్తారు. 2002కు ముందు పుట్టిన ఓటరు నమోదుపై తండ్రి, కుటుంబ సభ్యులు, రక్తసంబంధీకుల ధ్రువీకరణలను పరిశీలించనున్నారు. ఇందుకోసం 12 ధ్రువీకరణ పత్రాల్లో ఒకటి చూపెట్టాల్సి ఉంటుంది. ఆ విధమైన రు జువులు చూపెడితేనే ఓటరు జాబితాలో కొనసాగుతుంది. ఒకవేళ సరైన ధ్రువపత్రాలు లేనిపక్షంలో నిబంధనల ప్రకారం నోటీసులిచ్చి ఓటరు జాబితా నుంచి తొలగించనున్నారు. అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్నవారిని, మరణించిన వారిపేర్లను సైతం తొలగించడానికి చర్యలు చేపట్టనున్నారు. ఇలా ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కోసం బీఎల్‌వో అధికారి ఒక్కో ఇంటిని కనీసం నాలుగు పర్యాయాలు సందర్శించాల్సిన అవసరముంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో 2025 ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 4,67,489 ఓటర్లకు 4,06,840 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తిచేశారు. ఇంకా 60,649మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాల్సి ఉంటుంది. భువనగిరి నియోజకవర్గంలో 2,25,452 మంది ఓటర్లకు 1,91,546మంది మ్యాపింగ్ జరగ్గా, మరో 33,906మంది మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని 2,42,036మంది ఓటర్లకు 2,15,294మంది ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేశారు. మరో 26,743మంది మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది.

**జిల్లాలో ఓటర్లు 4,67,489**

ఎన్నికల సంఘం 2025లో సవరించిన ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4,67,489మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో గల రెండు పూర్తి నియోజకవర్గాలైన భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి 12 మండలాలకు సంబంధించిన ఓటరు జాబితాలోని ఓటర్లను మాత్రమే జిల్లా అధికారులు ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ చేపడుతున్నారు. జిల్లాలోని భు వనగిరి నియోజకవర్గంలో 2,25,452 మంది ఓటర్లు జాబితా, ఆలేరు నియోజకవర్గంలోని 2,42,037 మంది ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్‌స్థాయిలో ఓటరు జాబితా ప్రకారం మ్యాపిం గ్ అనంతరం బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి మరణించిన, అనర్హులను గుర్తించి ఓటర్ల జాబి తా నుంచి తొలగిస్తారు. అదేవిధంగా నవతరం ఓటర్లను జాబితాలో నమోదు చేస్తారు. ఈ విధంగా జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 87.03 శాతం పూర్తిచేశారు. నియోజకవర్గాల ప్రకారం భువనగిరిలో 84.96శాతం, ఆలేరు నియోజకవర్గంలో 88.95శాతం పూర్తిచేశారు.

**ఎస్ఐఆర్‌పై సమీక్షలు, సమావేశాలు**

జిల్లాలో ఎస్ఐఆర్‌ను విజయవంతం చేయాడానికి జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీలతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ కె. వెంకారెడ్డి ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు శిక్షణ, అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాజకీయ పార్టీలతో సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాజకీయ పార్టీలు బూత్‌స్థాయిలో ప్రతినిధులుగా బీఎల్ఏ నియామకాలు చేయడానికి ఆయా పార్టీలతో సంప్రదింపులు చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఇంటింటి సర్వేకోసం బీఎల్‌వోలు, ఇతర అధికారులకు జూన్ 15 నుంచి 24వ తేదీ వరకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. బూత్‌లెవెల్ అధికారులు జూన్25 నుంచి జూలై 24వతేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. జూలై 24వ తేదీన పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్ చేస్తారు. జూలై 31న ఓటరు జాబితా ముసాయిదాను ప్రకటిస్తారు. ఆగస్టు 30వ తేదీవరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, క్లయిమ్స్ స్వీకరిస్తారు. సెప్టెంబరు 28వ తేదీ వరకు అభ్యంతరాలను, క్లయిమ్స్‌ను పరిష్కరిస్తారు. అక్టోబరు1వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు.

# నేపాలీ ముఠా అరెస్టు

మారేడ్‌పల్లి, జూన్ 6:పని పనుషులుగా చేరి.. వృద్ధ దంపతులతో నమ్మకంగా ఉంటూ అదును చూసి దోపిడికి పాల్పడిన నేపాలీ ముఠా సభ్యులను జవహర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, విదేశీ కరెన్సీతోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సికింద్రాబాద్‌లోని మల్కాజ్‌గిరి డీసీపీ కార్యాలయంలో పోలీసు కమిషనర్ బి.సుమతి, డీసీపీ శ్రీధర్‌తో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. కౌకూర్‌లోని మోహన్స్ గల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో మురళీమోహన్, విజయలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. భర్త రిటైర్డు ప్రొఫెసర్ కాగా, భార్య డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఈ వృద్ధ దంపతుల ఇంట్లో ఎవరూ లేరని గుర్తించిన నేపాల్‌కు చెందిన మీనా అలియాస్ మమత, భర్త రాజేష్‌లు ఇంట్లో పని చేయడానికి ఇద్దరు పని మనుషులు ఉన్నారని, అన్ని పనులు చేసి పెడుతారని వారిని నమ్మించారు. ఏప్రిల్ 25వ తేదీన సబీనా అలియాస్ సునీతతో పాటు భర్తగా రాజేష్‌ను పరిచయం చేస్తూ ఆ ఇంట్లోకి పని మనుషులుగా చేరారు. ఈ క్రమంలో సబీనాకు వంట పని, ఇంటి పని సక్రమంగా నేర్పించడానికి మీనా కూడా వృద్ధ దంపతుల ఇంట్లోకి చేరింది. మే 11వ తేదీన మీనా అలియాస్ మమత పుట్టిన రోజు ఉందని క్వాటర్స్‌లో వేడుకలను ఏర్పాటు చేసింది. ముఠా సభ్యులైన సామ్రాట్, డేనియల్ చారో చాంగ్, కిరణ్, బిస్వాల్, జంకర్ శంకర్, కమల్‌లతో ముఠాను ఏర్పాటు చేసిన మీనా పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఒకొక్కరిని ఇంట్లోకి వచ్చేలా చేసింది. ఈ క్రమంలో నేపాలీ ముఠా సభ్యులు మురళీ మోహన్‌కు మత్తు మందు ఇచ్చి నిద్రలోకి జారుకునేలా చేశారు. అనంతరం అతని భార్య విజయలక్ష్మికి కూడా మత్తు మందు ఎక్కించే ప్రయత్నం చేయగా, ఆమె వారిని బతిమిలాడడంతో... ఆమె కాళ్లు, చేతులు కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేసి స్పృహ కోల్పోయేలా చేశారు. అల్మారాలను పగలగొట్టి సుమారు 60 తులాల బంగార, 15 కిలోల వెండి, రెండు సెల్ ఫోన్లు, 3వేల డాలర్ల నగదు, ఇతర విలువైన వస్తులను దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యారు. నిద్రలోంచి తెరుకున్న తరువాత మురళీమోహన్ వెంటనే జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎస్ఓటీ, సీసీఎస్ విభాగాలతో 6 బృందాలను ఏర్పాటు చేసి 5 రోజుల వ్యవధిలోనే నిందితులను సునీత అలియాస్ సబీనా, బిస్వాల్ విశ్వల్, కమల్ బహదూర్, జంకర్ బహదూర్, శంకర్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలింనట్లు తెలిపారు . పరారీలో ఉన్న మీనా, రాజేష్, డేనియల్ చారో అలియాస్ చాంగ్, కిరణ్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కుతరలించారు. బంజారాహిల్స్, జూన్ 6: జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్‌నగర్‌లో విశ్రాంత ఐపీఎస్ అధికారి సతీమణి తనూజా రంజన్ హత్యకేసులో పట్టుబడిన ఇద్దరు నిందితులను పోలీసులు 10రోజుల కస్టడీకి తీసుకున్నారు. గత నెల 8న విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్‌రంజన్ ఇంట్లో పనిచేస్తున్న కల్పన అలియాస్ ధర్మతో పాటు సహా ఏడుగురు నేపాలీగ్యాంగ్ సభ్యులు అతడి భార్య తనూజారంజన్‌ను హత్య చేసి భారీగా నగదు, బంగారం చోరీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పాలుపంచుకున్న కల్పనతో సహా ఆరుగురు నిందితులు పోలీసుల కళ్లుగప్పి నేపాల్‌కు పారిపోగా గ్యాంగ్ సభ్యుడు సునీల్ పర్యార్‌ను, ముంబయికి చెందిన బంగారం రిసీవర్ దిలీప్ బహదూర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా చంచల్‌గూడ జైల్లో ఉన్న సునీల్ పర్యార్, దిలీప్ బహదూర్‌ను 10రోజుల పాటు కస్టడీ తీసుకుని విచారించేందుకు కోర్టు అనుమతించింది. దీంతో శనివారం వారిద్దరినీ జూబ్లీహిల్స్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. నేపాలీ గ్యాంగ్‌లో ఎవరెవరున్నారు.

# బాలికపై లైంగిక దాడి

**ఇద్దరు యువకులపై పోక్సో కేసు**

శంకర్‌పల్లి : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఇద్దరు యువకులపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. శంకర్‌పల్లి సీఐ మిర్‌ముదాసర్ అలీ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ బాలిక (15)కు ఓ గ్రామానికి చెందిన డ్రైవర్‌గా పనిచేస్తున్న మాణిక్యం(28)తో మూడు నెలల కిందట, అలాగే, పట్టణానికే చెందిన ప్రైవేట్ వ్యాపారి సునీల్ (22)తోనూ పరిచయం ఏర్పడింది. కాగా, వారు ఇద్దరు ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న బాలిక కుటుంబీకులు శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ బాలికను శంషాబాద్‌లోని భరోసా కేంద్రానికి తరలించి వైద్యపరీక్షలు నిర్వహించి, ఆమె వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఆ ఇద్దరు యువకులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.





# చౌటుప్పల్ లో ఆర్టిసి బస్ డిపోను ఏర్పాటు చేయాలి

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**

**చౌటుప్పల్, జూన్ 06, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పట్టణంతో పాటు చుట్టుపక్క మండల ప్రాంతాల ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూడు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చౌటుప్పల్ బస్ డిపో ఏర్పాటు కోసం స్థలం కేటాయించడం జరిగిందని. కానీ నామమాత్రంగా బస్టాండ్ ను నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న బస్ డిపోగా మాత్రం నిర్మాణం చేయకుండా ప్రభుత్వం లీజుల పేరుమీద, పెట్రోల్ బంక్ పేరు మీద, కోట్ల విలువైనటువంటి స్థలం కబ్జాకు గురవుతుందని అన్నారు. చౌటుప్పల్ లో బస్సు డిపో లేకపోవడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. బస్ డిపో ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు, కొత్త బస్సుల నిర్వహణ,బస్సు సర్వీసుల ఏర్పాటు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాల కల్పనకు కూడా దోహదపడుతాయని అన్నారు. ప్రతిరోజు ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో చౌటుప్పల్ నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నందున ప్రజల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం,ఆర్టీసీ యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకొని చౌటుప్పల్లో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ , కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ నాయకులు ఆదిమూలం నందీశ్వర్, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోయ యాదయ్య, పాల్గొన్నారు .

# పల్లెర్ల గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యే బీర్ల ఐలన్న జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు(ఎం),జూన్6/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో శనివారం రోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నరేంద్ర గుప్తా,ఎంపీటీసీ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ సారయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి,వార్డ్ మెంబర్లు, నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం సమన్వయ సమావేశం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం సీనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్ మండల న్యాయ సేవల కమిటీ జి. సబిత అధ్యక్షతన జరిగింది.రాబోయే 20 జూన్ 2026 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు అవసరమైన చర్యలు, రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలకు అవగాహన కల్పించడం,వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తక్కువ సమయంలో,తక్కువ ఖర్చుతో తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని, సంబంధిత అధికారులు,పోలీసు శాఖ సిబ్బంది పూర్తి సహకారం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సూచించారు. ఈ సమావేశంలో



ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్న కుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. సత్తయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, రామన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, అడ్డగూడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలను సందర్శించిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు జూన్ 4, 6, 8,10 తేదీలలో జరగనున్న నేపథ్యంలో,మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలందర్ రెడ్డి శనివారం,నాతాళ్ళగూడెం,వలిగొండ, దాసిరెడ్డిగూడెం గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధసంక్షేమ,అభివృద్ధి పథకాల గురించి వివరించారు.అలాగే ఆయా పథకాల అమలు తీరును సమీక్షించి, లబ్ధిదారులు పొందిన ప్రయోజనాలపై ఆరా తీశారు.ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను తెలుసుకుని సంబంధిత అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా రైతులకు పంట అవశేషాల (స్టబుల్) దహనాన్ని పూర్తిగానివారించాలని సూచించారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గడంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు.అలాగే గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రోత్సహిస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా సదుపాయాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దశరథ నాయక్,సబ్ ఇన్‌స్పెక్టర్ యుగందర్ గౌడ్,మండల పంచాయతీ అధికారి వై



ప్రేమలత,మండల విద్యాశాఖ అధికారి భాస్కర్,ఏపీఓ పరశు రాములు తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అలాగే ఏపీఎం, పంచాయతీ రాజ్,ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్,ఇరిగేషన్ శాఖల సహాయ ఇంజినీర్లు కూడా హాజరయ్యారు.సంబంధిత గ్రామాల సర్పంచులు,వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామ సభల విజయవంతమైన నిర్వహణకు తమ సహకారాన్ని అందించారు.గ్రామ సభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ పథకాలపై తమ అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చౌటుప్పల్లో భవన నిర్మాణ కార్మికుల నిరవధిక సమ్మె

**చౌటుప్పల్,జూన్ 6, క్రైమ్ మిర్రర్: :** చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల భవన నిర్మాణ కార్మికులు శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ చిన్న కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద నిరవధిక సమ్మె నిర్వహించారు.ఈ సమ్మెకు వివిధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపినారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ప్రతి భవనక నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని, ప్రతి కార్మికులకి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలన్నారు.అలాగే ప్రతి కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించినచో 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో అంగవైకల్యం కలిగినచో పదిలక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలన్నారు.సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుడు సహజ మరణం చెందిన వారికి పది లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లించాలన్నారు.పతి కార్మికుల ఇంట్లో కుమార్తె వివాహానికి లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. సంక్షేమ బోర్డు కార్డు ఉన్న ప్రతి కార్మికుని ఇంటిలో ప్రసూతి సమయాన 60000 చెల్లించాలన్నారు.సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణను ఎత్తివేసి ప్రభుత్వమే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి పాషా, గుండెపోని రాములు,బొల్లా మౌని రాములు, నరసింహ,సుక్క యాదయ్య,ఎర్నం శ్రీనివాస్, నెలికంటి నరసింహ, కలకుంట్ల శివకుమార్,వెంకటయ్య,సీమ కండ్ల శ్రీరాములు, మడారి మార్క్ సదానందం, నరసింహ శ్రీను, జువ్వి యాదయ్య,లింగస్వామి, రేఖ,మల్లయ్య,ఉబ్బ యాదయ్య, జాజుల బిక్షపతి, గజ్జల రాజు, ఊదరి రామచంద్రం,బందేలా ఈశ్వర్,బాదరాజు లక్ష్మయ్య, గోరిగే సోములు,ఆదిమూలం నందీశ్వర్, కొంగరి మారయ్య, జంగయ్య పులమోని,శంకర్,దుర్గం గాలయ్య, సిరిపంగి దశరథ తదితరులు పాల్గొన్నారు.






## మహిళా సాధికారతలో పురుషుల పాత్ర

**ఆత్మకూరు(ఎం),జూన్6/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళా సాధికారతలో పురుషుల పాత్ర. మహిళల బాగాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో నీడ్స్ మంచి పరిసరాలా విద్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బోస్కో సేవ కేంద్రం మరియు విలీడ్ ప్రాజెక్ట్ సౌజన్యంతో సర్వేపల్లి గ్రామంలో ప్రోగ్రాం ఏర్పాటు చేసి లీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ అభ్యుదయము అంటే స్త్రీల అభివృద్ధి రాజ జీవితంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమాన భాగస్తులు సృష్టికి ఇద్దరు మూల స్తంభాలు స్త్రీ తల్లిగా, ప్రేయసిగా, సోదరిగా కుదురుగా పురుషులందరూ మద్దతు పలికినప్పుడు మహిళా సాధికారతగా ముందుకు వెళ్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కెల శిరీష,సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, నరసింహ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మండల వయోవృద్ధుల(టాస్కా)కమిటీ ఎన్నిక

**ఆత్మకూరు(ఎం),జూన్6/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం మండల కేంద్రం నందు టాస్కా మండల కమిటీని మండల పరిధిలోని వయోధికులు అందరు మండల కేంద్రములో సమావేశమై మండల కమిటీని జిల్లా కమిటీ సభ్యుల అధ్వర్యములో నూతన కమిటీని ఏకగ్రీవముగా ఎంపిక చేసుకున్నారు. కమిటీ స్వరూపము: అధ్యక్షులు:లోడి శంకరయ్య; ఉపాధ్యక్షులు: సుల్తాన్ పురుషోత్తం,యాస బుచ్చిరెడ్డి; ప్రధాన కార్యదర్శి: కౌకుంట్ల మదుసూదన్ రెడ్డి;సంయుక్త కార్యదర్శి:అంబోజు ఎల్లయ్య; ప్రచార కార్యదర్శి:బొబ్బల లాల్ రెడ్డి;కోశాధికారి: మాద నర్సయ్య; కార్యవర్గ సభ్యులు:దంతురి ఎల్లయ్య,మజ్జిగ నర్సయ్య,తవిటి హరినాదం,పెంట శాంతమ్మ,పంజాల మల్లేశం,సామ నర్సిరెడ్డి, గౌరవ సలహాదారు:యాస పద్మారెడ్డి;గౌరవ అధ్యక్షులుగా పరకాల నర్సయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ అధ్యక్షులు: ఎర్రగుంట వెంకటేశం;జిల్లా ప్రధాన కార్యదర్శి:దర్గాయి నర్సింగరావు;ఉపాధ్యక్షులు : సాదినేని దశరత,కరిపే నర్సింగరావు,కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, పీ. రాములు;రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతికంతం పూర్ణ చందర్ రాజు హాజరైనారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వయోధికులకు అండగా ఉంటామని, వయోధికులపై వారసుల వేధింపులకు వ్యతిరేకంగా వృద్ధులకు సహాయం చేస్తామని, ట్రిబ్యునల్ ద్వారా పరిష్కారములు లభిస్తున్నాయని తెలిపారు.



# మహాదేవపూర్ ఇసుక రీచ్‌లపై బీఆర్ఎస్ ఫైర్

- ఆన్‌లైన్ బుకింగ్ లారీల నుంచి వేల రూపాయల అదనపు వసూళ్లు
- ఇసుక బరువుల వ్యవహారంలో పారదర్శకత లోపం : శ్రీనివాస్ రావు
- అక్రమాలు అరికట్టకపోతే ఉద్యమం తప్పదన్న మండల అధ్యక్షుడు




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక రీచ్‌లలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని వచ్చిన లారీలకు ఎలాంటి అదనపు రుసుములు లేకుండా ఇసుక లోడింగ్ చేయాల్సి ఉండగా, ఒక్కో లారీపై రూ.2,100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా కాంటా పేరిట రూ.200, జేసీబీ మామూలు పేరిట రూ.200, ప్రైవేట్ కాంటాల పేరిట మరో రూ.200 చొప్పున వసూలు చేస్తూ లారీ యజమానులను, డ్రైవర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక రీచ్‌లలో లోడింగ్ చేసిన అనంతరం ఇతర ప్రాంతాల్లోని కాంటాలలో బరువు వేయగా టీజీఎండీసీ కాంటాలు, ప్రైవేట్ కాంటాల మధ్య ఒకటి నుంచి రెండు టన్నుల వరకు తేడా వస్తోందని, దీంతో రవాణాదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 12 టైర్ల లారీకి 26 టన్నులు, 14 టైర్ల లారీకి 32 టన్నులు, 16 టైర్ల లారీకి 35 టన్నుల ఇసుక అందాల్సి ఉండగా, కాంటాల తేడాల కారణంగా వాస్తవంగా తక్కువ ఇసుక లభిస్తోందని ఆరోపించారు. అలాగే రీచ్‌లలో డంపింగ్ పరిమాణాలపై కూడా స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు తమకు సంబంధించిన లారీలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, మిగతా వాహనాలకు లోడింగ్ నిలిపివేస్తున్నారని, దీంతో రవాణాదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఇన్ని ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత టీజీఎండీసీ, విజిలెన్స్ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లింగంపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 06:** వయసు పెరిగిందంటే నడవడం కష్టమే అనే అపోహలను చెరిపేస్తూ, 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి (బైలాటరల్ టోటల్ నీ రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆయనకు మళ్లీ స్వతంత్రంగా నడిచే అవకాశం కల్పించినట్లు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వైద్యులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రాఘవేంద్ర గత కొన్నేళ్లుగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియోఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. దీంతో నడవడం, మెట్లు ఎక్కడం, కుర్చీ నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారాయి. వయసుతో పాటు థైరాయిడ్ సమస్య, గతంలో స్ట్రోక్ రావడం వంటి ఆరోగ్య సమస్యల కారణంగా శస్త్రచికిత్స చేయించుకోవడంపై ఆయన సందిగ్ధత వ్యక్తం చేశారు. అయితే సమగ్ర వైద్య పరీక్షల అనంతరం ఆర్థోపెడిక్ సర్జన్ డా. శశివర్ధన్ నేతృత్వంలోని వైద్య బృందం రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. శస్త్రచికిత్స అనంతరం మొదటి రోజే రోగిని నిలబెట్టి పూర్తి బరువుతో నడిపించారు. ప్రత్యేక ఫిజియోథెరపీ, పునరావాస చికిత్సలతో ఆయన కోలుకునే ప్రక్రియ వేగంగా సాగి, నెల రోజుల్లోనే ఎలాంటి సహాయక పరికరం లేకుండా స్వయంగా నడిచే స్థితికి చేరుకున్నారు. కోలుకునే సమయంలో ఉపయోగించిన వాకర్‌ను మరో రోగికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆసుపత్రికి విరాళంగా అందించడం




విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డా. శశివర్ధన్ మాట్లాడుతూ, ఆధునిక జాయింట్ రీప్లేస్‌మెంట్ సాంకేతికత, మెరుగైన నొప్పి నియంత్రణ విధానాలు, వ్యక్తిగత పునరావాస చికిత్సల వల్ల వృద్ధాప్యంలో కూడా అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పిని వయసు సహజ లక్షణంగా భావించకుండా నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ మల్లేశ్ పాల్గొన్నారు. రాఘవేంద్ర కోలుకున్న తీరు, సరైన వైద్యంతో వృద్ధాప్యంలోనూ నొప్పిలేని జీవితం సాధ్యమని మరోసారి నిరూపించిందని వైద్యులు పేర్కొన్నారు.

# భీమలింగేశ్వర దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామ సమీపంలోని భీమలింగంను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం సందర్శించారు. భీమలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం ఇప్పటికే 2 కోట్ల రూపాయల నిధులు మంజూరుఅయ్యాయని, దేవాలయం నిర్మాణం, సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కోసం 45 కోట్లు,ఈ ప్రాంతం అభివృద్ధి చేసుకోవటానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా సహకరిస్తా అని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. భీమలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం అధికారులు ప్రణాళికాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మూసి ప్రక్షాళన చేసి,ఆలయ నిర్మాణం కూడా పూర్తి చేస్తామనిఅన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దుతామన్నారు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతంపలికారు. భీమలింగేశ్వర స్వామి వారికి ఎమ్మెల్యేప్రత్యేక పూజలునిర్వహించారు చుట్టూ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి



ఇరిగేషన్, రెవెన్యూ,అధికారులు,ఆర్కిటెక్ట్ ఇతర సిబ్బంది,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా కృషి చేస్తేనే వార్డుల అభివృద్ధి సాధ్యం

- 8,9,10,11,19 వ వార్డులలో ప్రజా అవగాహన-స్వచ్ఛత సమావేశం విజయవంతం
- బహిరంగంగా చెత్త వేస్తే భారీ జరిమానా...

-గంజాయి మత్తు పదార్థాలపై యువత,తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి...

- స్వచ్ఛ చౌటుప్పల్ గా తీర్చిదిద్దుదాం...
- మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,జూన్ 06,క్రైమ్ మిర్రర్ :** అన్ని వార్డులలో మొక్కలు నాటి స్వచ్ఛ చౌటుప్పల్ గా తీర్చిదిద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. "పరిశుభ్రమైన వార్డు -- ఆరోగ్యవంతమైన ప్రజలు" అనే నినాదంతో 8,9,1011,19 వ వార్డులలో శనివారం వివిధ వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించిన ప్రజా అవగాహన - స్వచ్ఛత సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, సిఐ మన్మధ కుమార్ లు పాల్గొని "మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలన్నారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రాధాన్యతని తెలిపారు. వార్డులలో ప్రతి రోజు దోమల నివారణ మందు పిచికారీ, ఒక రోజు విడిచి ఒక రోజు డ్రైనేజీల పరిశుభ్రత పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో స్వచ్ఛమైన, ఆరోగ్యవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళాభివృద్ధి సాధికారిక కేంద్రాలు నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ వారి అన్యోన్య దాంపత్యానికి బాటలు వేస్తుందని తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు కంకణ బద్ధుడు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఎనిమిదో వార్డులో లక్కారం చెరువు కట్ట సమస్య, బ్రహ్మంగారి గుడి నుండి హైస్కూల్ వరకు తారు రోడ్డు నిర్మాణం,వికలాంగుల కాలనీలో డ్రైనేజీ సమస్యలను మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. 8వ వార్డులో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మున్సిపల్ చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రారంభించారు. 9వ వార్డులో జంగాల కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అధిక ప్రాధాన్యత చైర్పర్సన్ హామీ ఇచ్చారు. పదో వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కౌన్సిలర్ దేపరాజు రమ్య రాజు చైర్పర్సన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వార్డులో ఉన్న ప్రధాన సమస్యలన్నిటిని రాబోయే మూడు నెలల కాలంలోనే అధికారుల సమన్వయంతో పూర్తిగా పరిష్కరిస్తామని సభ ముఖంగా హామీ ఇచ్చారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల పట్ల వార్డు ప్రజలు, తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఐ మన్మధ




కుమార్ తెలిపారు.

**కోతులు వీధికుక్కల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం...**

వివిధ వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతులు వీధి కుక్కల సమస్యపై చైర్ పర్సన్ స్పందిస్తూ వీధి కుక్కల నివారణకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తోపాటు, వాటి సంతానోత్పత్తి నివారణ చర్యలను కూడా చేపడతామని తెలియజేశారు. అలాగే కోతుల నివారణకు ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేశామని, కోతులను పట్టుకొని అడవుల్లో వదిలేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. తాను మున్సిపల్ కార్యాలయంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.

**బహిరంగంగా చెత్త వేస్తే 5000 జరిమానా, కేసులు తప్పవు..**

పట్టణ పరిశుభ్రత పై మున్సిపల్ యంత్రాంగం కఠిన నిర్ణయం తీసుకుందని చైర్ పర్సన్ తెలిపారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై, మురికి కాలవలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకూడదని సూచించారు. చెత్త ఆటోలకు మాత్రమే అందించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి బహిరంగంగా చెత్త వేసే వారికి 500 నుండి 5వేల వరకు భారీ జరిమానా విధించడంతోపాటు, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, సీఐ మన్మధ కుమార్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు కాసాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, వార్డు కౌన్సిలర్స్ బద్రి గాలయ్య,దేప రమ్య రాజు, పిల్లలమర్రి మధుసూదన్,షీ టీం అధికారులు,చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు,వార్డు అధ్యక్షులు పోలోజు శీనివాస్ చారి ఇందిరామ్మ కామిటి మేబర్ చింతల మహీధర్, చిటు మహేష్, పబ్బు శ్రీకాంత్, కో ఆప్షన్ నెంబర్ సందగాళ్ల విజయ సతీష్,వార్డు ప్రజలు, మహిళలు, యువత, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరోగ్య మిత్రల నియామక పరీక్ష నిర్వహించిన డీఎంహెచ్ఓ



**ఆర్సి.పురం పీహెచ్సీ తనిఖీ.. నాణ్యమైన సేవలపై ఆదేశాలు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 06:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. లలితా దేవి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆరోగ్య మిత్రల నియామకానికి సంబంధించిన పరీక్షను నిర్వహించారు. అనంతరం ఆమె ఆర్సి.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి లేబర్ రూమ్, ప్రయోగశాల, వ్యాక్సినేషన్ రూమ్ల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నిర్వహణ సంతృప్తికరంగా ఉండటంతో మెడికల్ ఆఫీసర్ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రిని నిర్దేశిత సమయాలకు అనుగుణంగా తెరిచి ఉంచాలని, విధులకు ఆలస్యంగా హాజరయ్యే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని సిబ్బందికి డీఎంహెచ్వో సూచించారు.



## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్**

**ఆత్మకూరు(ఎం),జూన్6/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నివాసంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి మరియు నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

## భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

- 60వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో కేసీఆర్ దంపతులతో భేటీ
- వెన్నవరం కుటుంబానికి తగిన రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తాం
- కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన భూపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతల సమక్షంలో జరిగిన ప్రత్యేక సమావేశం
- దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్ష
- పార్టీకి కుటుంబం చేసిన సేవలను గుర్తు చేసిన కేసీఆర్

**పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 06:** తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి తన సతీమణి గీతా భూపాల్ రెడ్డితో కలిసి తమ 60వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, శోభ కేసీఆర్ దంపతులను కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. వెన్నవరం కుటుంబం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో కుటుంబ సభ్యులకు తగిన రాజకీయ ప్రాధాన్యం, ఉన్నత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ భేటీలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కంటి చూపుకు రక్షణ కవచం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

- మునుగోడు నియోజకవర్గంలో నిరంతరాయంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు...
- ఇప్పటికే 13 వైద్య శిబిరాలు, 9766 మందికి కంటి పరీక్షలు, 2198 మందికి కంటి ఆపరేషన్లు, 4227 మందికి కళ్ల జోళ్ల పంపిణీ...
- నేడు మర్రిగూడెం మండల ప్రజలకు 14వ, ఉచిత కంటి వైద్య శిబిరం...

**చౌటుప్పల్,జూన్ 6, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు 13 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9766 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2198 మందికి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.. మునుగోడు మండల ప్రజలకు మునుగోడులో నిర్వహించిన మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడులో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చండూరు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చండూరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి



చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు. దీనిలో భాగంగానే నేడు ఆదివారం మర్రిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14వ. విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మర్రిగూడెం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని స్థానిక నాయకులు ఇప్పటికే గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రచారం నిర్వహించారు.




## గాంధీ ఆసుపత్రిలో వట్టే జానయ్య యాదవ్‌ను పరామర్శించిన రమేష్ యాదవ్

- జానయ్య యాదవ్ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన రమేష్ యాదవ్
- గాంధీ ఆసుపత్రిలో బీసీ ఉద్యమ నాయకుడి పరామర్శ

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 06:** గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉద్యమ నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. జానయ్య యాదవ్‌కు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే జానయ్య యాదవ్ ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రహ్లాదన్న జన్మదిన వేడుకలు పాల్గొన్న పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణన్న

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో వివేకానంద కళాశాల ఆవరణలో భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాదరావు జన్మదిన వేడుకలలో బిజెపి పార్టీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ మారుతి కిరణ్ బూనేటి శనివారం నాయకులతో కలిసి పాల్గొన్నారు. వారికి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పరిగి నియోజకవర్గ నాయకులు మోత్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కేశవులు, బిజెపి పార్టీ పరిగి పట్టణ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** సమాజ భద్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సూచించారు. శనివారం పరిగి పట్టణంలో నిర్వహించిన సురక్ష మిత్ర కార్యక్రమ ప్రారంభోత్సవానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ,జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా అధికారులతో కలిసి సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా పరిగి పట్టణంలో సురక్ష మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని,ఇందుకు ప్రత్యేక కృషి చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను అమలు చేస్తోందని,అ యితే ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే వాటి లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరుతాయని అన్నారు.మహిళలు, విద్యార్థులు, చిన్నారులు సురక్షితంగా ఉండేందుకు ప్రభుత్వం అలాగే పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అప్పుడే మహిళలు, చిన్నారులు,విద్యార్థుల భద్రతను సమర్థవంతంగా కాపాడగలమని పేర్కొన్నారు.సమాజంలో



జరిగే చిన్న చిన్న తప్పులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.చిన్న పొరపాట్లను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అవి పెద్ద సమస్యలుగా మారే ప్రమాదం ఉందన్నారు.సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.అలాగే గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు తమ పరిధిలో ఎక్కువ సంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. కుటుంబం అభివృద్ధి చెందడంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, ఒక తల్లి చదువుకున్నదైతే కుటుంబమంతా విద్యావంతం అవుతుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, మంచి విద్యను అభ్యసించాలని, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలో ఉన్న వివిధ రుగ్మతలను తొలగించేందుకు యువత, మహిళలు, ప్రజలందరూ బాధ్యతాయుతంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**కుల్కచర్ల ఎమ్మార్వో మనోహార్ చక్రవర్తి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల రెవెన్యూ అధికారి కుల్కచర్ల గ్రామ స్పెషల్ ఆఫీసర్ మనోహర్ చక్రవర్తి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ వారు వాళ్ళ అంజిలయ్య కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్నది వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో తగు చర్యలు చేపట్టాలని గ్రామంలో త్రాగునీరు విద్యుత్ పర్యావరణం పరిశుద్ధత విద్య వైద్యం తదితర సిబ్బంది అందుబాటులో ఉండాలని వారు సూచించారు. అలాగే వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్ మాట్లాడుతూ వార్డులలో జరిగే పనులు వార్డు మెంబర్లకి ఇవ్వాలని, వార్డులలో ఉండే కిరాణా షాపులలో బెల్ట్ షాపులు ఉండటం వల్ల సామాన్య ప్రజలు సంపాదించిన మొత్తం బెల్ట్ షాపులకు పరిమితమవుతున్నారని కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని గ్రామసభలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, వార్డ్ మెంబర్ కర్రె వినోద్ కుమార్ చల్ల నరసింహులు గొల్ల ఉదయ్, గాదే లక్ష్మి, ఏ రాజమ్మ, పి మంజుల, ఎస్ సత్యమ్మ, రాధిక పోలీస్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మిషన్ భగీరథ ఎయ్యి అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై గ్రామ సభల్లో అవగాహన



**గొల్లపల్లి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 06:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ సభల్లో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు చట్టాలు, భద్రతా అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసులు, భరోసా కేంద్రం సేవలు, షీ-టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. షీ-టీమ్స్ పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ మహిళల భద్రతకు కృషి చేస్తున్నాయని తెలిపారు. అలాగే పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు మెడికో-లీగల్ సేవలు, కౌన్సెలింగ్, సహాయ సహకారాలు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772, ఉమెన్ హెల్ప్‌లైన్ 181 లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సైబర్ నేరాలపై




మాట్లాడుతూ, అధిక లాభాల పేరుతో మోసగాళ్లు ప్రజలను వలలో వేసుకుంటున్నారని హెచ్చరించారు. అపరిచితుల పంపే లింకులు, ఏపీకే ఫైళ్లు ఓపెన్ చేయవద్దని, ఆన్‌లైన్ పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పార్సిల్, కొరియర్ పేరుతో కూడా మోసాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. నేరాల విచారణకే కాకుండా నేరాల నివారణలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణకు ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, మహిళలు, గ్రామస్థులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# అర్చకుల సంక్షేమమే లక్ష్యం..కార్యవర్గంలో ప్రాధాన్యం

**☞డీడీఎన్ అర్చక సంఘ సమావేశంలో ముగ్గురు సభ్యుల ఏకగ్రీవ ఎంపిక**

**☞రాష్ట్ర స్థాయిలో సేవలందించనున్న ముగ్గురు ప్రతినిధులు**

**☞దేవాదాయ ధర్మ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించనున్న జిల్లా ప్రతినిధులు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో శనివారం డీడీఎన్ అర్చక కార్యవర్గ అత్యవసర సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధి, అర్చక వృత్తికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి అర్చకులు, కార్యవర్గ సభ్యులు హాజరై అర్చకుల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాలు, దేవాదాయ శాఖతో సమన్వయం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అర్చకుల హక్కుల పరిరక్షణ, దేవాలయాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను రాష్ట్ర స్థాయిలో బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో పనిచేసేందుకు ముగ్గురు సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా అర్చకుల తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు వెల్లడించారు.

**రాష్ట్ర కార్యవర్గానికి ఎంపికైన సభ్యులు**



ఎంపికైన సభ్యులను సమావేశంలో పాల్గొన్న అర్చకులు, కార్యవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా అర్చకుల సంక్షేమం, ఆలయాల అభివృద్ధి, అర్చక వృత్తి గౌరవ పరిరక్షణ కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా అర్చకుల సమస్యలను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్చకుల ఐక్యతే సంఘ బలోపేతానికి మూలమని, అందరూ కలిసికట్టుగా పనిచేసి అర్చకుల అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం శ్రీ భక్తాంజనేయస్వామి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర కార్యవర్గానికి ఎంపికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు అర్చకులు, డీడీఎన్ అర్చక సంఘ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



**ప్రహ్లాదన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు పుట్టినరోజు వేడుకలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మాటుగూడెం గ్రామంలో ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి సంబంధించిన శనివారం వాల్ పోస్టర్‌ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని,సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే ఇప్పుడున్న ప్రభుత్వాలు పాలన జరుగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు వెంకట రాములు, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, నంచర్ల నారాయణ, బి రాములు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవులపై కాంగ్రెస్ కన్నెర్ర

కష్టజీవులపై కాంగ్రెస్ కన్నెర్ర చేసింది.. ఫుట్‌పాత్ ఆక్రమణల పేరుతో సీఎంసీ, కూకట్‌పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టి.. కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాఫ్ చౌరస్తా నుంచి.. కేహెచ్‌బీకాలనీ హైటెక్‌సిటీ రోడ్డులోని పోచమ్మ దేవాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న సుమారు 100 వరకు చిరు వ్యాపారాలను తొలగించారు. '20 ఏండ్లుగా రోడ్లపై జీవనోపాధి పొందుతున్నామని.. తమను అన్యాయంగా రోడ్డున పడేశారు' అని బాధితులు వాపోయారు. 'కులవృత్తిని నమ్ముకొని 20 ఏండ్లుగా కుండలమ్ముకొని బతుకుతున్నా. డబ్బాలు తొలగించి.. రోడ్డున పడేశారు. నాకు ఆరోగ్యం బాగలేదు.

# అమెరికాలో మేడ్చల్ యువకుడి హత్య..

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలో ఉంటున్న కూచ శ్రీనివాస్‌గౌడ్, నీలిమ దంపతులకు కొడుకు అన్షుల్ (28), కూతురు తన్వి ఉన్నారు. హైదరాబాద్‌లో బీటెక్ పూర్తిచేసిన అన్షుల్ మాస్టర్స్ చేయడానికి అమెరికా వెళ్లాడు. ఖాళీ సమయాల్లో పిజ్జా డెలివరీ బాయ్‌గా చేస్తున్నాడు. ఫిలడెల్ఫియా పోలీసుల సమాచారం ప్రకారం.. నార్త్ ఫిలడెల్ఫియాలోని రేమండ్ రోసేస్ హోమ్స్ హౌసింగ్ కాంప్లెక్స్‌లో శుక్రవారం అర్ధరాత్రి 12:30 గంటల తర్వాత కాల్పుల శబ్దాలు వచ్చాయన్న సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకొన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో తలకు బుల్లెట్ గాయంతో స్పృహ లేకుండా ఉన్న అన్షుల్ కనిపించాడు. వెంటనే టెంపుల్ యూనివర్సిటీ దవాఖానకు తరలించినప్పటికీ, అప్పటికే అతను చనిపోయినట్టు డాక్టర్లు ప్రకటించారు హౌసింగ్ కాంప్లెక్స్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌కు పిజ్జా డెలివరీ చేయడానికి అన్షుల్ వెళ్లాడని, అయితే అది ఖాళీ ఇల్లు అని ఫిలడెల్ఫియా పోలీస్ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ స్కాట్ స్మాల్ తెలిపారు. బాధితుడి సమీపంలో మూడు బుల్లెట్ షెల్స్ దొరికాయి. దీనినిబట్టి నిందితుడు చాలా దగ్గరగా నిలబడి కాల్పులు జరిపినట్టు డిటెక్టివ్‌లు భావిస్తున్నారు. ఆ ప్రాంతంలోని ఫిలడెల్ఫియా హౌసింగ్ అథారిటీకి చెందిన నిఘా కెమెరాల్లో పిజ్జా బాక్సులతో నడుచుకొంటూ వెళ్తున్న అన్షుల్‌ను నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులు వెంబడించడం కనిపించింది. కాల్పులు జరిగిన అసలు దృశ్యాలు కెమెరాలో రికార్డు కాకపోయినప్పటికీ ఈ ఫుటేజీ ద్వారా కీలక ఆధారాలు లభిస్తాయని పోలీసులు భావిస్తున్నారు. అన్షుల్ పనిచేస్తున్న 'పీట్స్ పిజ్జా' నుంచే ఈ ఆర్డర్ వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. కుటుంబసభ్యులకు శనివారం తెల్లవారున సమాచారం అందడంతో విషాదంలో మునిగిపోయారు. మృతదేహాన్ని సాధ్యమైనంత తర్వగా ఇంటికి పంపించాలని అన్షుల్ సోదరి తన్వి కోరారు.



# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం: రంగదాముని పల్లిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..!

**కీసరలో భూ కబ్జాదారుల ఆగడాలు**

**అర్ధరాత్రి చీర్యాల్‌లో భార్యాభర్తలపై దాడి**

**ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు**

**కీసర, జూన్ 6:** కీసర సర్కిల్‌లో భూ కబ్జాదారుల ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అది ప్రభుత్వ భూమి అయినా, ప్రైవేటు భూమి అయినా మింగేస్తున్నారు. ఈ క్రమంలోనే చీర్యాల్ గ్రామంలో ఒక వ్యక్తి గుండాలతో కలిసి ఒక రైతుకు చెందిన భూమిని కబ్జా చేసేందుకు యత్నించడమే కాకుండా అడ్డువచ్చిన భార్యాభర్తలపై విచక్షణరహితంగా దాడులు చేశారు. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదుచేసినా ఫలితం లేకుండా పోయిందని, పోలీసులు భు కబ్జాదారుడితో కుమ్మక్కై వారికే వత్తాసు పలుకుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం... కీసర సర్కిల్, చీర్యాల్ గ్రామానికి చెందిన కోల రమేశ్, పారిజాతం దంపతులకు అదే గ్రామంలోని సర్వేనెంబర్ 156లో 1 ఎకరా, 37 గుంటల భూమి ఉంది. వీరి భూమి పక్కనే నగరానికి చెందిన పల్లె భద్రారెడ్డికి కూడా కొంత భూమి ఉంది. అయితే గత కొంతకాలంగా భద్రారెడ్డి తన భూమికి ఆనుకుని ఉన్న భూమి కూడా తనదేనంటూ పలుమార్లు కోల రమేష్ కుటుంబంపై దాడులకు పాల్పడినట్లు బాధితులు తెలిపారు. దీనిపై గతంలోనూ చాలాసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని, గతంలో ఓసారి తమ భూమిలోని కంటైనర్‌లో నిద్రిస్తున్న తమ కుటుంబ సభ్యుడిపై పెట్రోల్ పోసి, చితకబాధినట్లు బాధితులు వాపోయారు. 2025లో కూడా భద్రారెడ్డి తమ భూమిని కబ్జాచేసేందుకు యత్నించడమే కాకుండా తమపై దాడులకు పాల్పడితే తాము అప్పటి రాచకొండ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, దీనిపై స్పంధించిన సీపీ ఎవరి భూమిలో వారు ఉండాలని, ఇరువురిని ఆదేశించినట్లు బాధితులు తెలిపారు. దీంతో కొద్ది రోజులు మిన్నకుండా ఉన్న భద్రారెడ్డి మళ్లీ గత కొన్ని రోజులుగా తమ భూమిని కబ్జా చేసేందుకు యత్నించడమే కాకుండా తమపై దాడులకు పాల్పడుతూ తమను చంపుతామంటూ బెదిరిస్తున్నాడని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం అర్ధరాత్రి సుమారు 50మంది గూండాలతో కలిసి భద్రారెడ్డి తమపై దాడిచేసినట్లు రమేష్, పారిజాతం దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గూండాల దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులు ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నారు.



## కోహెడలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభోత్సవానికి బయలుదేరిన చౌడపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఆసియాలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ కొహేడలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు చౌడపూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు భారీగా తరలి వెళ్లారు. ఈ మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ సదుపాయం కల్పించే విధంగా రైతులకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బయలుదేరిన వారిలో చౌడపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, చౌడపూర్ గ్రామ సర్పంచ్ డ్వాక్రా సంఘం మహిళలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు బయలుదేరి వెళ్లారు.

